Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 23-12-42 ★ No. 236

అధినివేశప్రతిపత్తికాదు—'సంపూర్ణస్వాతంత్ర్యం'

భారతప్రతిష్టంభన అంతమొందింప రస్సెలు దంపతుల సూచనలు

యుద్ధకాలమున, యుద్ధానంతరము భారతదేశపు హోదాగూర్చి నిర్ణయం అవసరము

సమస్యాపరిష్కారమునకు మిత్రమండలిరాజ్యాలప్రతినిధిసంఘాన్ని ఇండియాకు పంపవలెను

న్యూయార్కు, డిసెంబరు 22:—

భారతసమస్యయొక్క అంతర్జాతీయ ప్రాముఖ్యతను చర్చిస్తూ బెర్ట్రాండ్ రస్సెలు, పాట్రిషియా రస్సెల్ గార్లు ఒక అమెరికన్ పత్రికలో ఈ క్రింది సూచనలు చేశారు.

సంపూర్ణ స్వాతంత్ర్యం

భారతీయులు వాంఛించే స్వరాజ్య (హోంరూలు) ఆశయాన్ని అంగీకరించాలి. బ్రిటిషు కామన్ వెల్తులో ఒక భాగంగా వుండే అధినివేశ ప్రతిపత్తి అనే అభిప్రాయంలో కాకుండా ఆధునిక ప్రపంచంలో ఏదేశానికైనా వుండునట్టి స్వాతంత్ర్యాధికారం ఇండియాకుకూడా కర్దనేభావంతో భారత ప్రజాళన్ని ఆమోదించాలి.

పరిమితి

ఐతే జాతులకుగల ఈ స్వాతంత్ర్యాధికారానికి పరిమితి వుండవలెను. "ఒక జాతినిగురించి నిర్ణయించే అధికారం మరొకజాతికి వుండరాదుకాని, ప్రతిజాతికి సంబంధించిన కొన్ని సమస్యలు అంతరిచే చర్చింపబడవలెను. దీనివలన ప్రజాస్వామ్య పరిపాలనా సూత్రము అంతర్జాతీయ వ్యవహారాలకు కూడా వర్తింపచేయబడినట్లు భావింపవచ్చును".

రెండువిధాలనిర్ణయాలు

"యుద్ధం ముగిసేవరకూ ఒకవిధమైన నిర్ణయమూ, యుద్ధానంతరం భారత ప్రతిపత్తిగురించి వేరొకవిధమైన నిర్ణయమున్నూ కావించవలసి యుండును. యుద్ధజరిగే సమయంలోనే ఈ నిర్ణయాలు చేయవలసి వుంటుంది. ఎందుచేతనంటే పిటికిన్నీ, యుద్ధంవల్ల భారతదేశంయొక్క వైఖరికిన్నీ సంబంధంవున్నది. యుద్ధంజరిగేంతటివరకూ, యుద్ధంలో విజయంకలగటమే ప్రధానోద్దేశంగా పనిచేసి ఈ సమస్యను పరిష్కరించాలి. త్వరపడి అనాలోచితంగా చేయబడే పరిష్కారంవల్ల ప్రమాదా లేర్పడతవి. అట్టి వాటిని నివారించవచ్చు.

మిత్రరాజ్యాల సంఘం

ప్రధానసమస్యలను తెలుసుకోటానికీ, వివిధపక్షనాయకులతో సంప్రదించటానికిన్నీ మిత్రరాజ్యాల సంఘం (కమిషన్) ఒకటి నియమించబడాలి. (1) యుద్ధం జరిగేంతటివరకూ యుద్ధానికి తోడ్పడగల తాత్కాలిక ప్రయత్నాలను కనిపెట్టుటయున్నూ, (2) యుద్ధానంతరం అమలుజరపబడగల భారతసమస్యా పరిష్కారాన్ని సాధించటమూ, అను ఈ రెండు లక్ష్యాలతో ఈకమిషనునియామకము కావలెను. సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు తమ ప్రయత్నాలు ఫలించగలవనే మిక్కుటమైన ఆశతో విఫలీకృతులైనారు. మేమునూచించిన కమిషను ఆసంప్రతింపులు తిరిగిసాగించవలెను.

మిలెరోవోవైపు రష్యను పురోగమనం

శత్రువులు చెల్లాచెదరై పోతున్నారు

మాస్కో, డిసెంబరు 22:—

సోవియటుసేనలు దాక్షిణధ్యరంగంలో అప్రతిహతంగా ముందుకు పోతున్నవి. మిలెరోవో రైల్వేజంక్షనుకు 20 మైళ్లదూరంలో సోవియటుసేనలున్నవి. ఈ పురోగమనంలో శత్రువుకు చాలా జనక్షయం, యుద్ధవరికరాల నష్టం కలిగింది.

మిలెరోవో ప్రాముఖ్యం

మిలెరోవోను పట్టుకున్నట్లు రష్యనులు చేసిన ప్రకటనమీద రాయిటరు మిశ్రితరి విలేఖరి గ్రాస్తూ యిది చాలా ముఖ్యమైన కూడలి స్థలమనిన్నీ యిక్కడనుంచే రెండు రైల్వేలైనులు దక్షిణంగాను నైరృతిగాను 20 మైళ్లదూరంలో ఉన్న డాన్నెట్జుకు పోతున్నవని తెలుపుచున్నాడు.

వారోనెజు రాష్ట్రపు రైల్వే లైనులో ఉన్నది మిలెరోవో పట్టణం. దీన్ని పట్టుకోటానికి జర్మన్ ప్రబలనిరోధాన్ని యెదుర్కోవలసివస్తున్నది అయినా రష్యనులు యేమాత్రం సడలటంలేదు కొంతవరకు పెద్ద ఆక్సిసుసేనలను చుట్టుముట్టి యుండవచ్చు. కాని శత్రుసేనలు భయభ్రాంతులై తమ స్థావరాలను యుద్ధపరికరాలను వదలి పారిపోతున్నట్లు రష్యను నివేదికలలో గలదు. అందుచే వీరు చుట్టుముట్టినసేనలు కొద్దికావచ్చు. అయినా ఈ సేనలు పారిపోవటంవల్ల రష్యనులు కాకససు మార్గముల చేరటానికి చేస్తున్న యుద్ధ ప్రయత్నాలకు అవరోధమేమిన్నీ ఉండదు. ఇపుడు రష్యాకుగలుగుతున్న విజయాలలో సేనానిపైవ్యాలకు ముప్పు మూడిందనే చెప్పవచ్చు.

రష్యాసేనల పురోగమనం

ఇప్పటి కాగురోజులనుంచిన్నీ డాన్ రంగంలో ప్రారంభమైన విజృంభణలో సోవియటుసేనలు 60 నుండి 90 మైళ్లదూరపు ముందుకు పోయిరని చెప్పవచ్చునని రాయిటర్ ప్రత్యేక విలేఖరి గ్రాస్తున్నాడు. డాన్‌నది దాటి యెంతో ముందుకు వచ్చారు. ఈవారంలో స్టాలిన్‌గ్రాడు యుద్ధప్రదేశం యిబ్బందైపోయింది. కలాచినుంచి సిరఫిమోవిచివరకు, అక్కడనుంచి బొగుచారుకు ఉత్తర ప్రదేశం వరకు 400 మైళ్ల స్థలంనుంచి జర్మనులు తరిమివేయబడిరి. మిలెరోవో పడిపోతే రాష్ట్రపునుంచి స్టాలిన్‌గ్రాడుకుండే ముఖ్యమైన మార్గం జర్మనులకు లేకుండా పోతుంది.

పట్టణముల ఆక్రమణ

మంగళవారం ప్రత్యేక ప్రకటనలో యిట్లా ఉన్నది:—

డాన్ మధ్య ప్రదేశంలో డిసెంబరు 22 న మనసేనలు విజృంభించి యెన్నో జనాకీర్ణ ప్రాంతాలను ఆక్రమించెను. అందులో పెద్ద పట్టణాలు నికోల్స్కీ, వెర్కనీ, గ్రాచెవిస్కీ, పాపాల్కీ, నామెన్స్కీ యింకా కొన్నిఉన్నవి. ఇప్పటికి యీయుద్ధంఆరంభమైనతరువాత డిసెంబరు 16 నుంచి 20200 మంది ఖైదీలుగా పట్టుబడిరి. 108 టాంకులు, 1637 ఫిరంగులు, 2369 మరఫిరంగులు, 6735 లారీలు, 6500 గుఱ్ఱాలు, 82 మందుగుండు వగైరా పెట్టెలు మన స్వాధీనమయ్యెను. సాయంత్రానికి యేడువేలమంది ఆఫీసర్లు సైన్యము యుద్ధరంగమున వదలివేయబడిరి.

(3 వ పేజి చూడుడు)

కలకత్తాపై మూడవదాడి

చాల కొద్దిబాంబులు వేయబడెను

నష్టము బహుస్వల్పము

సైనికాధికారుల ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 23:—

"డిసెంబరు 22, 23 మంగళ బుధవారము రాత్రి కొలది శత్రు విమానములు కలకత్తా ప్రాంతముపై కొద్దికాలము మరల దాడి గావించెను. పూర్తివివరము లింకను తెలియలేదు. కాని చాల కొద్ది బాంబులు మాత్రమే వేయబడినట్లు తెలియుచున్నది. జననష్టము, ఆస్తికి నష్టము స్వల్పమని నమ్మబడుచున్నది" అని ఇండియా జాయింటు కమాండు యుద్ధ ప్రకటన తెలుపుచున్నది.

ప్రజల ప్రశాంతత

కలకత్తా, డిసెంబరు 23:—

నేడు, అనగా డిసెంబరు 22/23 తేదీ అర్ధరాత్రి సమయమున కలకత్తాపై ఒక గంటకాలము శత్రు విమానదాడి జరిగెను. కలకత్తా ప్రాంతముపై దాడి జరుగుట కిది మూడవ పర్యాయము. ప్రజలు శాంతముగా సురక్షితమైన ప్రదేశములలో తలదాచుకొనిరి. తమ విధులను నిర్వర్తించుచుండిన ఏ. ఆర్. పి. వారు తప్పవీధులలో రాకపోకలేమియు లేకుండెను. శత్రు విమానము లన్నియు వెళ్లిపోయినట్లు హెచ్చరిక జరిగిన అరగంట తరువాత నగరవాసులందరు పడుకొని హాయిగా నిద్రపోయిరి.

రెండవదాడి వివరములు

కలకత్తా, డిసెంబరు 22:—

కలకత్తాలో నేటి ఉదయము రెండవసారి కొద్ది కాలము విమానదాడి హెచ్చరిక జరిగెను. గత రాత్రి దాడికంటె గూడ నిది స్వల్పదాడి. కొద్ది బాంబులు మాత్రమే వేయబడెను. విమానదాడి హెచ్చరిక జరుగగానే ఏ. ఆర్. పి. వారు, పోలీసులు మున్నగు అధికారులు కాగ్లలోను, మోటారు బైసికళ్లమీద మునె ళ్ళి తమ తమ విధ్యుక్తములను నిర్వర్తించిరి.

అల్పనష్టం

అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధి కాగ్లలో నగరమునందు పర్యటనము గావించిన సమయమున నగర ప్రజలందరు ప్రశాంతముగా నిద్రించుచుండిరి. ఇంతవరకు వచ్చినవార్తలనుబట్టి ఈ దాడిలో గాయపడిన వారిసంఖ్య, మరణించిన వారిసంఖ్య బహుస్వల్పమనియు, ఆస్తికి నష్టముగూడ బహుస్వల్పమనియు, కొద్దిబాంబులు మాత్రమే వేయబడెననియు తెలియుచున్నది. అరడజను విమానములకంటె తక్కువే ఈ దాడిలో పాల్గొనెను. ఒక్క ప్రదేశములో మాత్రమవిబాంబులు వేసెను. ముఖ్యమని తలపదగిన ప్రదేశాలమీద బాంబులుపడలేదు. ఏ. ఆర్. పి. వారు చేయవలసినపని స్వల్పముగా నుండెను. దానిని వారు బాగుగా నిర్వర్తించిరి.

45 నిమిషముల హెచ్చరిక

మనఫైటర్లు పైకివెళ్లి శత్రువిమానములను తరిమివేసెను. విమానదాడి హెచ్చరిక 45 నిమిషములపాటు మాత్రము అమలులో నుండెను. గుండుతూటాకలు ఏ. ఆర్. పి. సిబ్బందిలో నొకనిశిరస్త్రకవచములో గుచ్చుకొనెను. కాని ఆతని కెట్టి గాయములు తగులలేదు. (అ.ప్రె)

బెంగాలు మంత్రుల ఢిల్లీప్రయాణం

న్యూఢిల్లీ, డిసెంబరు 22:—

గౌ॥ సర్ జె. బి. శ్రీవత్సవగారు సమావేశపరిచినసభలో పాల్గొనుటకు బెంగాలులో దేశరక్షణశాఖామంత్రి యగు శ్రీ సంతోష్ కుమారబాసుగారును మరి యొక మంత్రి బెనర్జీగారును కార్యదర్శులతోసహా యిచ్చటికివచ్చి సివిల్ డిఫెన్సుశాఖసభ్యుని యింటిలోనున్నారు. బెంగాలులో పౌరరక్షణ కార్యములనుగూర్చి బెంగాల్ మంత్రులు ఇండియా ప్రభుత్వాధికారులతో చర్చింతురని తెలియుచున్నది.

బర్మాపై విమానదాడి

ఆక్యాబ్ విమానాశ్రయమునకు నష్టము

ఆరకాన్ జయించుటవల్ల బర్మా వశముకాదు

న్యూఢిల్లీ, డిసెంబరు 22:—

ఇండియా జాయింటు కమాండు యుద్ధ ప్రకటనలో ఈ క్రిందివిధముగా కలదు:—

నిన్న, డిసెంబరు 21 తేదీ, ఆర్ ఏ ఎఫ్. ఫైటరు విమానములు క్రిందుగావెళ్లి ఆక్యాబ్ ప్రాంతమునందలి శత్రులక్ష్యములపై ఫిరంగులను, మరతుపాకులను ప్రయోగించెను. శత్రువులు విమానవిధ్వంసక శతఘ్నికలను హెచ్చుగా ప్రయోగించినను మనఫైటర్లు ఆక్యాబ్ విమానాశ్రయమునకు, విమాన విధ్వంసక శతఘ్నికలందు ప్రదేశములకు, ఘత్యోగాకయ్యలో నుండిన ఒక పెద్ద స్టీమరుకు నష్టము కలుగజేసెను. గస్తీకి వెళ్లిన యితర ఫైటరువిమానములు ఆరకాన్ తీరమున ఒక జపానీసు విమానమును చూచి దాని నెదుర్కొని కూల్చివేసిరి. అది మండుచు సముద్రములో పడిపోయెను. ఈ యుద్ధచర్యలనుండి మన విమానములు రెండు తిరిగి రాలేదు.

ఆరకాన్ జయించుటవల్ల బర్మావశముకాదు

లండను, డిసెంబరు 22:—

బర్మిస్ విలేఖరి యొకడు నేడు డెయిలీ టెలిగ్రాఫ్ పత్రికలో నిట్లు వ్రాయుచున్నాడు:—

సముద్రతీర ప్రాంతమును ఆరకానును జయించుటవల్ల బర్మాఅంతయు మిత్రమండలి స్వాధీనముకాదు. ఇకముందు బర్మాలో మిత్రమండలివారు వేయు ఎత్తులన్నియు యితరత్రా జరుగుచున్న యుద్ధ పరిణామముపై నాధారపడియుండుననుటప్పట్టము. నైసర్గికమును యిబ్బందులుటుండ, దూరప్రాచ్య యుద్ధములో బర్మా అత్యంత ప్రాధాన్యము వహించినదగుటచే బర్మాను రక్షించుటకు జపానువారు గావించు సన్నాహములనుగూడ మిత్రమండలివా రెదుర్కొనవలసియుండరు. జపానువారినుండి బర్మా నురల జయింపబడునని జనరల్ వావెల్ గావించియుండిన వాగ్దానమును నెఱవేర్చుటకు యిప్పుడు బర్మాలో జరుగుచున్న పురోగమనము మొదటి మెట్టు.

చైనా యుద్ధము

జపానుదాడి - చైనావారి ప్రతిఘటన

చుంకింగు, డిశంబరు 21:—

జపానుసేనలు బర్మానులడి పశ్చిమచైనాపై దాడిసలుపుటకు గావించిన ప్రయత్నములను జెనరలు చాంగ్‌కైషేక్ సేనలు నిరోధించుచున్నవి. బర్మా యూనాను సరిహద్దుప్రాంతములందున్న మేకాంగునది ఉపనదులు నానితి టాపింగు నదులను రెండు జపాను సైనికదళములు దాటినవి గాని చైనావారు ఈరెండు సైనికదళాలను ధ్వంస మొనర్చిరి.

లాషియోపై బాంబులు

చుంకింగు, డిశంబరు 22:—

డిసెంబరు 20 వ తేది రాత్రి అమెరికా విమానాలు లాషియోపై దాడిసలిపి బాంబులు వేసిరనియు నష్టము అధికముగ నుండెననియు ఒకప్రకటన గావింపబడినది.

ధరల కంట్రోలు

సులభంగ పరిష్కరింప తగిన సమస్యకాదు

లాహోరులో సర్కారుగారి ప్రసంగం

యుద్ధానంతర పునర్నిర్మాణసమస్యల పరిశీలన

లాహోరు, డిసెంబరు 22:—

ఆహార ధాన్యముల వెలకంట్రోలు నిర్ణయం విషయంలో సాధకబాధకాలనుసరించి యుద్ధానంతర పునర్నిర్మాణ సమస్యలను సరించి భారతవాణిజ్య సభ్యులు శ్రీ నలినీరంజన సర్కారుగారు లాహోరు లో ఆర్థిక మహాసభను ప్రారంభిస్తూ ఇట్లు ఉపన్యసించారు.

సమస్యా వివరణ

శ్రీ సర్కారుగారు రిట్లు మాట్లాడిరి. కంట్రోలు విధానంలోవున్న లోపాలను సవరించటానికి ప్రభుత్వం వారు సిద్ధంగావున్నారు. ఆహారధాన్యములపైన కంట్రోలువిధానం సక్రమంగా నెరవేరవలెనంటే ఆహారధాన్యాల సరఫరా అంతటిమీదనూ, ప్రజల అవసరముల విషయంలోనూ, ప్రభుత్వంవారికి పూర్తి అధికారం వుండాలి. అనగా, లభ్యమగు ఆహార వస్తు సామగ్రియొక్క విక్రయము, కంట్రోలున్నూ, ప్రజల అవసరములకు పరిమితి నేర్పరచుటయున్నూ ఈ రెండున్నూ ధరల కంట్రోలుకు చాలా ప్రధానమైనవి. వ్యవసాయమే ప్రధానమైన ఇండియావంటి దేశములో ఆహారధాన్యముల సరఫరా అంతటిమీద ఈ కంట్రోలును అమలుజరపటంగాని ప్రజలాక్కొక్కరి నిత్యావసరాలకు పరిమితిని నిర్ణయించటంగాని చాలా కష్టసాధ్యమైనపని. అదీగాక, ప్రజలలో అధికసంఖ్యాకులు ఈసమస్యను అర్థంచేసుకొని, ప్రభుత్వ విధానంతో పూర్తిగా సహకారం చేస్తేనే గాని ఈపద్ధతి కొనసాగజాలదు.

బ్రిటనుకు ఇండియాకు గల తేడా

యుద్ధ సమయంలో కంట్రోలు పద్ధతు లందేదేశంలోగాని నూటికి నూరు పాళ్లు విజయవంతం కాలేవు. బ్రిటనులో ప్రజలకు ప్రభుత్వానికి సంపూర్ణమైన "సహకారమూ ఏకీభావమూ వుండటంచాతనూ, అధికారం యావత్తూ ఒక్కరిచేతులోనే వుండటంచేతనూ బ్రిటనులో కంట్రోలు విధానం చాలావరకు ఫలకారి ఐంది. భారతదేశంలో విపరీత రాజకీయ పరిస్థితులవల్లనూ, రాష్ట్రాలలోని రాజ్యాంగ విధానంవల్లనూ, కంట్రోలు విధానం పూర్తిగా కొనసాగటానికి సాధ్యమవటంలేదు. ప్రస్తుతం ఈదేశంలో అమలులోవున్న కంట్రోలు విధానం లోప

(2..వ పేజి చూడుడు)

మ్యూనిచ్‌పై బాంబులు

నష్టం అధికముగనుండెను

లండను, డిసెంబరు 22:—

రాయల్ ఏర్‌ఫోర్సు విమానాలు నిన్న రాత్రి మ్యూనిచ్‌నగరముపై దాడి సలిపి పెక్కుబాంబులు వేసినవనియు నగరంలో పెక్కుచోట్ల మంటలు లేచినవనియు ఒక ప్రకటన గావింపబడినది. రాయలువిమానాలు ఈ నగరంపై దాడి సలుపుట కిది నాల్గవ పర్యాయము. దాడిసలిపిన విమానాలలో 12 విమానాల జాడలు తెలియకున్నది.

మ్యూనిచ్‌నగరము జర్మనీలోనినగరాలలో నాల్గవది. జనసంఖ్య దాదాపు 10 లక్షలు. ఇచ్చట పెక్కు యుద్ధసామగ్రిఫాక్టరీలున్నవి. అంతేకాక నాజీఉద్యమం ప్రారంభమైనది ఈ నగరమునందే.

జపానువారి కొత్తరకం బాంబు

లండను, డిశంబరు 22:—

ఆకాశములో అమెరికను లిబరేటరు ఫార్ట్రెస్ విమానాలఘాటికి జపాను జీరో విమానాలు బహుశా తట్టుకోలేక యిపుడు జపానీయులు కొత్తరకం ఆకాశబాంబులను ప్రయోగిస్తున్నారు. ఈ బాంబులు నేల మీదపడుటకు పూర్వం మధ్య ఆకాశంలోనే పేలును.

గుండ్రని ఎరుపు గీత ఉండే టయరునే కోరుడు



'ఇండియా'' సూపరు సైకిల్ టయరులు

INDIA SUPER CYCLE TYRES

ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

క్షత్రియ మహాసభ

(*)

తణుకులో సమావేశం

శ్రీ జయపురం మహారాజుగారి అధ్యక్షత

(స్వకీయవిలేఖరి)

తణుకు, డిసెంబరు 18:—

శ్రీ జయపురం మహారాజావారు నిన్నటి మొన్నటి రోజులలో తణుకునందు మకాము చేసిరి. వారు ఈ ఊరియందున్న హరిజన విద్యార్థుల వసతిగృహమును, స్త్రీసమాజమును, హార్డింజ్‌పుర మందిరమును, ఇంకా అనేకములయిన సంస్థలను చూచిరి. శ్రీవారికి అన్నిచోటులను విశేషసన్మానములు జరిగినవి. అన్ని సంస్థలకునూ ఘోరి విరాళములనొసంగిరి.

చిత్రకళా ప్రదర్శనం

నిన్నటిరోజున శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారును, వారి శిష్యులును చిత్రించిన చిత్రకళా ప్రదర్శనమును శ్రీ వారు బహిర్గతముగావించి, 100 రూ. విరాళము నిచ్చిరి.

తరువాత తణుకులోనున్న సేవాసదనమునకు విచ్చేసి, సన్మానింపబడిరి. సదనమునకు రూ. 300/- ల నిచ్చిరి. నిన్నటి సాయంకాలము సదనమునందలి బాలికలచే శ్రీ కృష్ణతులాభారము ప్రదర్శించబడినది. శ్రీ వారు బాలికల నైపుణ్యమును కొనియాడుచు వారికే ప్రత్యేకముగా 100 రూ/- నిచ్చిరి.

28 వ క్షత్రియ మహాసభ

శ్రీ మహారాజా విక్రమ దేవవర్మగారు నిన్నటి రోజున తణుకు పురమున 28 జతల ఎడ్లులాగు చక్కని రథముపై నూరేగింపబడి క్షత్రియ మహాసభ జరుగు స్థలమునకు తీసికొని రాబడిరి. సభకు సుమారు 5,000 వేల మంది వచ్చిరి. అనేకులు వినతిపత్రములు స్వాగతపత్రములు చదివిరి. క్షత్రియ సమాజమువారు వెండిపై చెక్కబడ్డ చక్కని స్వాగత పత్రమును చదివిరి. స్వాగతము నిచ్చిరి.

తత్పూర్వ అధ్యక్షులు క్షత్రియుల చరిత్రను చక్కగా వివరించుచు ఉపన్యసించిరి.

తీరానాలు

ఈ దిగువ తీర్మానము లేకగ్రీవముగా నంగీకరింపబడ్డవి:—

1, సనాతన కాలమునుండియు క్షత్రియ జాతికి స్వతంత్ర జీవనమే ఆదర్శమయి యుండుటచేత యీ సమ్మేళనము అట్టి జీవనమే ప్రోత్సహించుచున్నది. దేశాభివృద్ధికి కృషియు, వాణిజ్యమును ముఖ్యములగుటవలన సాధ్యమగునంతవరకు క్షత్రియులు ఆ కార్యములనే చేయుచుండవలెను.

2. జ్ఞానవిజ్ఞానములకు విద్యయే ప్రధానమగుటవలన క్షత్రియులు స్త్రీలును పురుషులును విద్యావంతులు కావలెననియు అందులకు తగు ప్రోత్సాహము నీయవలెనని తగు పని చేయవలెనని యీ సభ వారు కోరుచున్నారు.

3. శరీరమునకు వ్యాయామమే శరణ్యమగుటవలన ప్రతిక్షత్రియ యువకుడున్నూ అందులకు పూనుకొని, గ్రామగ్రామములందు వ్యాయామసంఘముల నేర్పాటు చేయవలెను.

4. భాగ్యవివాహములు సంఘాభివృద్ధికి ప్రతిబంధకములు గావున అట్టిదురాచారములను యీ సంఘమువారు నిరసించుచున్నారు.

5. ఐహిక, ఆముష్మిక లాభములకు మతమే ప్రధానమైనను మతవిషయమైనవిద్య గరపబడుచుండుటలేదు గనుక, అట్టివిద్యను క్షత్రియు లందరును నేర్చుకొనవలెను.

ముగింపు

అధ్యక్షునికి వందనములతోను, సభను జయప్రదముగా నడుపుటకు శ్రమపడ్డపండితరాజుగారికి వందనాలతో సభ ముగిసినది

తర్వాత శ్రీ మహారాజావారు క్షత్రియ సమాజమునకు వేయిరూపాయిల నిచ్చుచు తాము సమాజమునకు మహారాజ పోషకులగ నుండుటకు మిక్కిలి దయతో నంగీకరించిరి.

శ్రీవారు నేటి యుదయమునసే రాజమహేంద్రవరమునకు వెళ్లిరి.

క్రీ॥ శే॥ వి. రఘునాథరావుగారు

తిరుపతి, డిశంబరు 21:—

తిరుపతి దేవస్థాన ఉన్నత పాఠశాలలో 39 సం॥ ప్రాధానోపాధ్యాయులుగా పని చేసిన శ్రీ వి. రఘునాథరావుగారు 18 వ తేది మధరాసులో కీర్తిశేషులైరి.

వీరి జ్ఞాపకార్థము దేవస్థాన ఉన్నత పాఠశాలకు సెలవు యివ్వబడింది. తిరుపతి కో ఆపరేటివ్ బ్యాంకికి ఇతడు అధ్యక్షులుగా పనిచేసినందున బ్యాంకికూడ ఈ దినము మూయబడినది.

ఈదినము పాఠశాలహాలులో జరిగిన సభలో అతని మరణమునకు చింతించుచు నొక తీర్మానము గావింపబడెను. (స్వ. వి.)

నంద్యాలలో ఆహారపదార్థాలస్టాకులు

కలెక్టరు ఉత్తరవులవే పోలీసులు స్వాధీనపర్చుకొనిరి

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, డిశంబరు 21:—

గత మాసమున రూపాయ 1 కి దాదాపు 7 పళ్లు (మద్రాసు) ప్రకారము విక్రయించుచుండిన జొన్నలు యీ వారమున రూపాయ 1-కి 4½ పళ్లవరకును ధర పెరిగెను. ఆ ధరకును విరివిగా జొన్నలు విక్రయించబడక, ప్రజలు మిక్కిలి యిబ్బందిపడుచు, మిక్కిలి ఆలజడి జెందియుండిరి.

యీ పరిస్థితులను స్థానిక సబు కలెక్టరయిన శ్రీ యస్. సుబ్రమణ్యం ఐ.సి.ఎస్. గారికి దెలియగానే, వారు యీచటి బజారుకువచ్చి విచారించిరి. వ్యాపారు లొద్దనున్నలను యిండ్లయందు విరివిగా నిలువజేసి, విక్రయమునకు విడుదల జేయకుండిరని తెలుసుకొని, యీచటి వ్యాపారుల ధాన్యపు గోడవులను, జొన్నధాన్యము నిలువజేసినట్లుగా అనుమానింపదగు యిండ్లను సోదాజేసి జొన్నధాన్యపు నిలువలు స్వాధీనపరుచుకొనవలసినదిగా స్థానిక స్టేషనరీ సబు మేజస్ట్రేటుగారికి ఇండియారక్షణ చట్టమునుపయోగించి వుత్తరువుచేసిరి.

ఆవుత్తరవుల ప్రకారం స్థానిక స్టేషనరీ సబు మేజస్ట్రేటు అగు శ్రీ ఎం. శేషయ్యగారును, రెవిన్యూ యిన్‌స్పెక్టర్ అగు శ్రీ పి. హనుమంతరావుగారును, పోలీసు ప్రొబేషనరీ సబు యిన్‌స్పెక్టరు అగు శ్రీ ఎక్. రామచంద్రన్ గారును, పోలీసుల సహాయంతో మొన్న సాయంత్రము నుండి యీచటి ధాన్యపు గోడవులను అనుమానించిన యితర గృహములను సోదాగావించి నిన్న సాయంత్రం వరకు దాదాపు 530 బస్తాల జొన్నలను, 10 బస్తాల గోధుమలను, 150 గ్రోసుల అగ్గిపెట్టెలను స్వాధీనపరచుకొనిరి. గోధుమలన్ను, అగ్గిపెట్టెలన్ను, తమ కాతా పుస్తకములందు లెక్కచూపించక దాచియుంచినట్లుగా దెలియనగుచున్నది.

పై స్వాధీనపర్చుకొనిన జొన్నలున్ను, గోధుమలున్ను, అగ్గిపెట్టెలున్ను, యీచట ప్రారంభించబడిన బీదల ధాన్యపుడిపోకు దేర్చబడి రూపాయ 1 కి 6½ పళ్లప్రకారం జొన్నలు ప్రజలకు విక్రయింపబడుచున్నవి.

అధికారులు యింకను పురపు అన్నివీధులదర్శించి, ధాన్యపు నిలువలనుగూర్చి విచారణలు గావించుచు అనుమానింపదగు గృహముల సోదాగావించి ధాన్యపు నిలువలను బయటకు దీయుచున్నారు.

ఆంధ్రదేశ పత్రికావిలేఖరుల సమావేశం

రాజమండ్రి, డిశెంబరు 19—

ఈ నెల 17 వ తేదీన ఇవటూరి వారి గృహమునందు శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య పంతులుగారి ఆధిపత్యమున జరిగిన రాజమహేంద్రవర పత్రికా విలేఖరుల సభయందు రాబోవు 1943 ఫిబ్రవరి 13, 14 తేదీలలో జరుగబోవు ఆంధ్ర మహాసభసమావేశ సమయమున ఆంధ్రదేశ పత్రికా విలేఖరుల సమావేశము జరిపించుటకున్ను, అందులకు గాను రాజమహేంద్రవర పత్రికావిలేఖరుల నుండి ఆహ్వాన సంఘము నొకదానిని ఏర్పాటుచేయుటకు తీర్మానింపబడినది.

(స్వ. వి.)

రష్యాయుద్ధం

(1-వ పేజి తరువాయి)

స్టాలిన్‌గ్రాడు రంగం

స్టాలిన్‌గ్రాడు ఫ్యాక్టరీప్రదేశంలో జరిగిన యుద్ధంలో జర్మను కాల్బలదళాలు రెండు ఒక్కరోజున నాశనం చేయబడెను. ఫిరంగుల యుద్ధం జరిగెను. వాయవ్యంగా తీవ్రయుద్ధం జరిగెను. నైరృతిగా శత్రువు టాంకులతో కాల్బలంతోను పోరాటం జరిగెను. జర్మనులు ఒకపట్నం కోసం ఒత్తిడిచేసి పోరాడగా దానిని సోవియటుసేనలు నిరోధించెను. ఈ యెదురుదాడిలో అరు శత్రువుల టాంకులను నాశనము జేసిరి. 2 వందల మంది ఆఫీసర్లు సైన్యము హతులైరి.

మధ్యరంగము

మధ్యరంగములో (మాస్కో) సోవియటు సేనలు అదివరలో దెల్పిన ప్రాంతములను గట్టి చేసుకొనుచు శత్రుదాడులను నిరోధించుచుండెను. రెజావుకు పడమరగా సోవియటు సేనలు ఒక శత్రు పదాతిదళమును నాశము జేసెను. శత్రువు ఆఫీసర్లు సైన్యము మూడు వందలమందిని యుద్ధరంగమీద వదిలివేయబడెను.

ఒకటోనెంబరు జర్మను విమానదళాధికారిని డాన్ రంగానికి మార్చినట్లు ఒక వార్త దెలుపుచున్నది.

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకన్జీ మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకు వెళ్లి వీరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" హకీమ్ ఎం. వీ. రజిక్, కరాచి. "అనేక వ్యాధిగ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణముగలిగినది" వైద్యపండిత ఎ. డి. శర్మ ప్యాట్నా సిటీ. "దీనికి సరియైనమందు లోకములో లేకలేదు." "హకీమ్ ఎ.ఎచ్. కాన్ జహంగిర్ బాదీ" అశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

నేను నేటివ్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడనుగాను, చెడునడతలచే రాత్రులయందు యింద్రియ స్కలనమై తుదకు పుంస్త్వముకూడ పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నేను అతనికి నా దేహస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, సేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనుశక్తి గలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీప్రకటన చేస్తాను. పుంసత్వమును గోలుపోయి, వేలకొలదిరూపాయలు ఖర్చుచేసి, గుణము పొందనివారీ ఔషధమును సేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయు ఆర్డరులతో అడ్వాన్సు పంపవలెను.

గ్యారంటీ: ఈమందుచే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసు చేసెదరు.

★

ముఖ్య గమనింపు: వరములు బలహీనత, నపుంసకత్వము, మొదలగు వ్యాధులకే ఉపయోగింప దగినది. మేహవ్యాధులకు ఉపయోగింపవచ్చును. మంచి రక్తమును అభివృద్ధిపరచును.

★ ★

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/-
పై పూతకు ఉపయోగించు తైలము రు. 3/8/-

వివరములకు, Manager,

DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA, PUNJAB.

దరుల్ - షాఫా గొలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

1940 సం॥ డిసెంబరు 13 తేదీ గల నెం 9 లైసెన్సు ద్వారా ఈ అడ్డపు అంకెల కాంపిటిషనుకు బొంబాయి కలెక్టరు గారిచే అనుమతియొసంగబడినది.

☞ నిబంధనలను వివరములను జాగ్రత్తగా చదవండి.

పోటీ నెం. 42.) (ఆఖరు పోస్టింగ్ తేదీ 7-1-1943.

అన్ని సరియైన 6 ప్రైజులకు పంచబడును.

ఈ దిగువ ప్రైజులన్నియు ఆయాగెల్చువారులకు గ్యారంటీ చేయబడినవి. వసూలును బట్టి అవి యెన్నడు మారవు.

బొంబాయి, ఇండియన్ బ్యాంకు లిమిటెడ్‌లో డిపాజిట్టు చేయబడిన మా సీల్డు సొల్యూషనుతో సరిగా నుండు అన్ని సరియైన సొల్యూషను పంపు ప్రతివారికి అన్ని సరియైనబహుమతులు రు. 2000/-

రూ. 100/-ల బహుమతి యే రెండు వరుసలైన సరిగానున్న ప్రతివారికి
రూ. 20/-ల బహుమతి యే 1 వరుసయైన సరిగానున్న ప్రతివారికి
రూ. 5/-ల బహుమతి మొదటి రెండు అడ్డపుఅంకెలు సరిగానున్న ప్రతివారి

ఈ చదరములో 10 మొదలు 25 వరకు గల అంకెలను వాడి వేసిన అంకెమళ్లీ వేయకుండ, ప్రతికాలము వరుసయున్ను, రెండు హైమూలలు కూడిన మొత్తం 70 వచ్చునట్లు కూర్చవలెను.

ఆఖరు పోస్టింగు తేదీ **1943** సం॥ జనవరి **7**

అన్ని ఎంట్రీలు 1943 సం॥ జనవరి 11-వ తేదీవరకు తీసుకొనబడును. తర్వాత వచ్చిన యేయెంట్రీగాని పరిగణింపబడదు. ఫలితములు 1943 సం॥ జనవరి 21-వ తేదీన పోటీదార్లకు పంపబడును. ఫలితములు చేరనిచో ఒక వారము రోజులలోమాకు తెలియపర్చవలెను.

ప్రవేశరుసుము:— ఒక యెంట్రీకి 1 రూపాయి, 3-కి రూ 2/- లు. 8-కి రూ 5/- లు

నిబంధనలు:— పైన చెప్పిన రేటుప్రకారం తెల్లకాగితంమీద ఎన్ని జవాబులైనను పంపవచ్చును. రుసుము, మనిఆర్డరు లేక ఇండియన్ పోస్టలు ఆర్డరుద్వారా పంపి, యం. ఓ. రసీదును యెంట్రీలతో పంపవలెను. ఈపోటీలో అన్నీ సరియైన ప్రైజులు గెల్చువారి సంఖ్యనుబట్టి పందిరెట్టు మొత్తము రు. 12,000/- లకు హెచ్చుగాని తగ్గగాని యగును. మా సీల్డు సొల్యూషనులోని ప్రతి అరకు, సంఖ్యకు సరిగా నున్న సొల్యూషను మాత్రమే సరియైనదిగా పరిగణింపబడును. మీరు పంపే యెంట్రీలకు వరుస నెంబరు వేసి అందులోపంపే ఎంట్రీలమొత్తము సంఖ్యను తెలుపుడు. Write your name, address and entry figures clearly in English only. ఫలితములకు ఎంట్రీలతో చీటి అంటించిన మీ అడ్రెసు వ్రాసిన కవరును పంపవలయును. పోటీలో గెలుపొందారు ఒక బహుమతిని మాత్రమే పొందగలడు. ఈ పోటీకి సంబంధించిన విషయము లన్నిటిలో మేనేజరు నిర్ధారణే కడపటిది.

Sealed Solution to Contest No. 40 — అదే న్యాయరీత్యా బద్ధమైనది. ఇదిప్రవేశమునకు ముఖ్యమైన మరకు.

1st Row	12	17	23	10
2nd Row	15	18	20	9
3rd Row	16	13	11	22
4th Row	19	14	8	21

మీ జవాబులను, రుసుమును పంపు విలాసం.

The Manager,
The National Distributing Co.
Mherwan Building, (A.P.D.) Sir Pherozeshah Mehta Road, Fort, BOMBAY.

ధన్వంతరిఔషధాలయం
కవిరాజు ఏ. ఎస్. రావు బెజవాడ.
పిల్లల జ్వరబిళ్ళలు, సమస్తవ్యాధుల నివారించి భీమబలమిచ్చునది.
గోపాల్సు పొదిన.
సర్వమేహమును నిర్మూలింపజేయునది.
గోపాల్సు అంబరు పిల్సు.
కృష్ణాజిల్లా-పెంట్లపంకదారకన్నయ్య, బెజవాడ.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి
కుష్టు - సుఖ - చర్మ - బొల్లి
ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే. ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సకనిపెట్టి జీవకు వేలకోసులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు:— (4-65)
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

స్త్రీలను సంతోషపరచుటకు సులభమార్గము యేది
తిలానాదరి
ఈ పైపూతవలన ½ గంటలో అమిత శక్తి కలిగి స్త్రీ పురుషులకు ఆనంద మిచ్చును. 10 పూలబల డబ్బి 1-కి రు. 2.
కస్తూరి లేహ్యము
మనము కోరునంతసేపు స్థంభనశక్తి నిచ్చి పటుత్వం కలిగించును. 6 పూలబల డబ్బి 1-కి రు. 1-8-0. పోస్టేజి అ. 7.
Raja Vaidya H. M. KAMALUDDEEN, P.O. Karvetinagar, (Chittoor Dt.)

ప్రతిదినము దంతధావన చేయుటకు ప్రఖ్యాతి వహించిన
బాలాంజనడిపోవారి
"భాస్కర్ పండ్లపొడి"
విడిపొట్లము 1-కి రు. 0-1-0
కాకినాడ స్టాకిస్టులు: చిట్టూరి రంగయ్య అండ్ సన్సు, పసలపూడి సత్యంగారు
రాజమండ్రి స్టాకిస్టులు: అరవ రామస్వామి అండ్ సన్సు
ప్రతిపట్టణములో స్టాకిస్టులు కావలెను
వివరములకు, డిస్ట్రిబ్యూటర్లు:- జగదీశ్ & కంపెనీ, కాకినాడ.